# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



మిరుదొడ్డి : మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అల్వాల గ్రామ యువకులు



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్డ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామ ఉప సర్పంచ్ మల్లేశం, బీజేపీ నాయలు

- బీజేపీ, కాంగ్రెస్‌లతో ఒరిగిందేమీలేదు
- అభివృద్ధిని చూడండి.. అబద్ధాలను నమ్మొద్దు
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ఇందుప్రియాల్ ఉపసర్పంచ్‌తో పాటు పలువురు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

రాయపోల్, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని దుబ్బాక బీఆరఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామ ఉపసర్పంచ్ మల్లేశంతో పాటు సూర్యప్రకాశ్, అశోక్, హనుమంతు, కృష్ణ, రాజు బీజేపీకి రాజీనామా చేసి ఎంపీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధిని చూడాలని, అబద్ధాలను నమ్మి మోసపోతే గోసడుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలో గ్రామాల్లోకి వస్తారని, వారి మాటలను నమ్మొద్దన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆరఎస్ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

### దుబ్బాకపై ఎగిరేది గులాబీ జెండానే..

మిరుదొడ్డి, అక్టోబర్ 18 : ఉద్యమాల పురిటిగడ్డ దుబ్బాకపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అల్వాల గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన సుమారు 50మంది యువకులు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. దుబ్బాక ప్రజలు చాలా విజ్ఞులని, ప్రతిపక్ష పార్టీలు చేసే జిమ్మిక్కులను నమ్మకుండా కారుగుర్తుకు ఓటు వేసి తనను దీవిస్తారని తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు సముచిత స్థానం కల్పిస్తానని చెప్పారు. కార్యక్రమంలో అల్వాల గ్రామ ఉపసర్పంచ్ దిలీప్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గున్నమ్మగారి ప్రసాద్, బీఆర్ఎస్ యూత్ నాయకులు నిమ్మ నితిన్, నానం గణేశ్, ఎండీ సాదక్, తుడుం సాయిలు, ఎర్రోళ్ల నరేశ్, కిరణ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన రుద్రారం గ్రామ వివిధ పార్టీల నాయకులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామంలోని ఆయా పార్టీలకు చెందిన మ్యాదరి నర్సింహులు, నరేందర్‌రెడ్డి, పడాల నిఖిల్‌తోపాటు పలువురు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజలు సీఎం కేసీఆర్ వెంటనే ఉన్నారని తెలిపారు. 70 ఏండ్లు గత పాలకులు చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసి చూపించారని తెలిపారు. దుబ్బాక నియోజవర్గంలోని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, బాణాల రాజు, ఏఎంసీ డైరెక్టర్ అభిలాశ్‌రావు, అరవింద్, బోయిని రామస్వామి, బక్కి పవన్, నేరండ్ల నవీన్, పడాల నిఖిల్ పాల్గొన్నారు.

# లక్షన్నర మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలి

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి,
- ములుగులో బూత్ కమిటీ సమావేశం



ములుగులో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

ములుగు, అక్టోబర్ 18 : గజ్వేల్‌లో కేసీఆర్‌కు లక్షన్నర ఓట్ల మెజార్టీ అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. ములుగులో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకొని ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు కానున్నదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలు, కుల సంఘాలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఏకగ్రీవ తీర్మానాలు చేశారని తెలిపారు. కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లక్షన్నర ఓట్ల పైచిలుకు మెజార్టీని కానుకగా అందించాలన్నారు. మేనిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీ నేతలు కంగుతిన్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాలు చేసింది శూన్యమని, ఎన్నికల్లో వారికి డిపాజిట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మాఅర్జున్‌గౌడ్, పీఏసీఎస్, ఏఎంసీ, ఎంపీపీ ఉపాధ్యక్షులు నరేశ్‌గౌడ్, భూపాల్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు మీడియా సహకరించాలి

- ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందిస్తాం
- జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్
- కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 18 : శానససభ ఎన్నికల రోజు వారీ జిల్లా సమాచారాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకు కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ప్రారంభించామని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియాకు రోజువారీ ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు మీడియా సెంటర్ ప్రారంభించామన్నారు. కేబుల్, శాటిలైట్ చానల్‌లో వచ్చే ఎన్నికల వార్తలను రికార్డు చేయడానికి, వార్తలను వీక్షించడానికి టీవీలను ఏర్పాటు చేశామని, మీడియాకు ఎన్నికల వివరాలను అందించేందుకు కంప్యూటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నామినేషన్ సందర్భంగా జిల్లాలో గల నాలుగు నియోజకవర్గాల్లో రోజూ వేసిన నామినేషన్లు, అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు అన్ని మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వివిధ పత్రికలు, చానళ్లలో వచ్చే పెయిడ్ న్యూస్‌లను పరిశీలించేందుకు, పొలిటికల్ అడ్వటైజ్‌మెంట్‌ను ముందస్తుగా పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు మీడియా సెంటర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డీపీఆర్వో, ఎంసీఎంసీ కన్వీనర్ బి.రవికుమార్, కలెక్టరేట్ ఏవో రెహమాన్, సమాచార పౌరసంబంధాల శాఖ డీఈ తిరుపతి నాయక్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, ఎంసీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్



గజ్వేల్‌లో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేస్తున్న నియోజకవర్గ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు

# కేసీఆర్‌కే మా మద్దతు

- గజ్వేల్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ఏకగ్రీవ తీర్మానం
- సీఎం కేసీఆర్ పాలనలో గజ్వేల్ అభివృద్ధి
- వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు
- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్డ్డి

గజ్వేల్, అక్టోబర్ 18 : గజ్వేల్ నియోజకవర్గ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు కేసీఆర్‌కే తమ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని వైష్ణవి గార్డెన్స్‌లో జరిగిన ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల నియోజకవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పంగ మల్లేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్ రూపురేఖలు మారాయని తెలిపారు. గజ్వేల్‌లో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను గుర్తించి ప్రత్యేకంగా భవనాన్ని మంజూరు చేశారని, త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వాలు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులను గుర్తించిన దాఖలాలు లేవన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు, జిల్లా నాయకులు రవీందర్‌రావు, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల అధ్యక్షులు శ్రీనివాస్, రాములు, సుధాకర్, వేణుగోపాల్, కనకయ్య, శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ ఆధ్వర్యంలో...

సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ గజ్వేల్ నియోజకవర్గ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మాన పత్రాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు దేవదాస్, వెంకటేశ్వర్లు, రాజాగౌడ్, నిమ్మ రమేశ్ పాల్గొన్నారు.